ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
శనివారం 08, జులై 2023 8 పేజీలు



## కాళేశ్వరం జలాలను శ్రీరాంసాగర్‌లోకి విడుదల చేసిన స్పీకర్ పోచారం, మంత్రి అల్లోల


కాళేశ్వరం జలాలను శ్రీరాంసాగర్‌లోకి విడుదల చేసిన స్పీకర్ పోచారం, మంత్రి అల్లోల

2 లో..

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంలోఀ భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వరద కాలువ ద్వారా చేరుకున్న గోదావరి జలాలను ముప్కాల్ పంప్‌హౌజ్ ద్వారా ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి కాళేశ్వరం నీళ్లను శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలు విడుదల చేశారు.

## వైకుంఠ ధామాలలో నీటి సౌకర్యం.. కల్పించాలి

2 లో..



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*
జిల్లాలలోని పురపాలక సంఘాలు, గ్రామాలలో ఏర్పాటు చేసిన వైకుంఠాధామాలలో నీటి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోగల సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మిషన్ భగీరథ అధికారులు, ఇంజ నీరింగ్ అధి కారులతో సమీక్ష నిర్వ హించారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె సైరన్



2 లో..

- మూడవ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మె
- ప్రభుత్వం స్పందించకపోతే నిర్వహణ అస్తవ్యస్తం



*హాజీపూర్, ప్రభాతవార్త*
గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు సమ్మె మూడవ రోజుకు చేరింది. పంచాయతీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల క్రమబద్ధికరణ, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయడం వంటి ప్రధాన డిమాండ్లతో సమ్మె చేస్తున్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు, కారోబార్‌లు సమ్మె నిర్వహించారు. మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలగాను దాదాపు 100 మంది వర్కర్లు పని చేస్తున్నారు. వీరి నిరవధిక సమ్మెతో గ్రామల్లో పారిశుద్ధ్య పనులు మొదలుకొని తాగునీటి సరఫరా, మొక్కల సంరక్షణ, డ్రైనేజీల నిర్వహణ వంటి పనులు స్థంభించే పరి స్థితి కని సిస్తుంది.

2లో...

## రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్



2లో...

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*
రాష్ట్రంలో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ జి.వో.నం.58,59,76,118 అమలు ధరణి పోర్టల్ నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకొని ఏండ్లుగా జీవిస్తున్న వారికి అట్టి భూమిపై హక్కు కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జి.ఓ.నం.58,59 ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా జి.ఓ. నం.59 క్రింద వచ్చిన దరఖాస్తుల్లో 10 లక్షల రూపాయలకు పైన చెల్లించాల్సిన 1వేయి 458 దరఖాస్తుదారులు వెంటనే చెల్లింపులు జరిపేలా వారికి నోటీసులు జారీ చేయాలని, నిర్ణీత గడువులోగా చెల్లింపు చేయని పక్షంలో నిబంధనల మేరకు భవన నిర్మాణాలు కూల్చివేయాలని తెలిపారు.

## మన ఊరు మనబడి పనులు పూర్తి కావాలి


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*
మన ఊరు మనబడి ప్రగతి పనులు సెప్టెంబరులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశించారు.

## సాకారమైన పోడు.... రైతుల కల

8లో...



- హక్కుదారులకు పోడు పట్టాల పంపిణీ
- ఆదివాసిల హక్కుల కోసం పోరాడిన కుమ్రం భీం ఆశయ సాధనకు సీఎం కేసీఆర్ కృషి






# రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** రాష్ట్రంలో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధి కారులతో ప్రభుత్వ జి.వో.నం.58,59,76,118 అమలు ధరణి పోర్టల్ నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకొని ఏండ్లుగా జీవిస్తున్న వారికి అట్టి భూమిపై హక్కు కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జి.ఓ.నం.58,59 ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జి.ఓ. నం.59 క్రింద వచ్చిన దరఖాస్తులో 10 లక్షల రూపాయలకు పైన చెల్లించాల్సిన 1వేయి 458 దరఖాస్తు దారులు వెంటనే చెల్లింపులు జరిపేలా వారికి నోటీసులు జారీ చేయాలని, నిర్ణీత గడువులోగా చెల్లింపు చేయని పక్షంలో నిబంధనల మేరకు భవన నిర్మాణాలు కూల్చివేయాలని తెలిపారు. 1లక్షల రూపాయలలోపు చెల్లించాల్సిన 3వేల 689 దరఖాస్తులకు నోటీసులు అందించి త్వరతిగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని, నామమాత్రపు ధరలో భూ క్రమబద్ధికరణకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. జి.వో.నం 58 క్రింద గతంలో 20వేల 668 మంది లబ్ధిదారులకు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. భూముల క్రమబద్ధికరణ కటాఫ్ తేదీని 2జూన్



2020కు పొడిగిస్తూ జి.వో.నం. 58,58,76 క్రింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జి.వో.నం.58 క్రింద 1లక్షా 20వేల 357 దరఖాస్తులు జి.వో.నం.59క్రింద 57వేల 661 దరఖాస్తులు జి.వో.నం. 76 క్రింద 11వేల 810 దరఖాస్తులు వచ్చాయని, క్షేత్రస్థాయిలో విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని తెలిపారు. జి.వో.నం 118 క్రింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను 15 రోజులలోగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ధరణి క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, నూతనంగా ధరణి పోర్టల్లో 5 మాడ్యూల్స్ అందుబాటులో తీసుకురావడం జరిగిందని, ఈ క్రమంలో ధరణి సేవలను విస్తృతం చేయడంలో తలెత్తిన లోపాలను సవరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ధరణిలో చేరిన నకిలీ సర్వే లాగిన్‌లో జత చేశామని, వివిధ సంస్థలకు మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాలలో తప్పులు ఉన్నట్లయితే సవరించే అధికారాన్ని కలెక్టర్ లాగిన్‌లో కల్పించామని, ఆధార్ సీడింగ్ సమయంలో పొరపాటు వల్ల ఒకరి భూమి మరో వ్యక్తికి అనుసంధానమైందని, వీటి సవరణకు తహసిల్దార్ లాగిన్‌లో అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. నాలా కన్వెన్షన్ భూములు, ప్రభుత్వ భూముల్లో, ఇంటి స్థలాలలో, మిస్సింగ్ సర్వే నెంబర్లకు సర్వే నెంబర్లు కేటాయింపుకు ఏర్పాటు చేశామని, రైతు భూమిలో కొంత అమ్మినప్పుడు తన ఖాతాలో విస్తీర్ణం తొలగిపోలేదని, అలాంటి వాటిని సవరించేందకు కలెక్టర్ లాగిన్ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఆర్.ఎస్.ఆర్. ప్యూరిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాల పైబడి ఉన్న 12 వేల 546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్.ఎస్.ఆర్ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్లు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ భవనంలోని వీడియకో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జి.వో.నం59 క్రింద 2వేల 819 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తుల పరిశీలన కొరకు 7 బృందాలను నియమించడం జరిగిందని, 20 రోజులలోగా పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి నివేదిక అందిస్తామని తెలిపారు. జి.వో.నం.76 క్రింద సింగరేణి స్థలాలలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారి నుండి భూ క్రమబద్ధికరణ కొరకు 674 దరఖాస్తులు వచ్చాయని, 370 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, 270 దఖాస్తులు రిజిస్ట్రేషన్ కొరకు పెండింగ్‌లో ఉన్నాయని, త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలదేవి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# సెప్టెంబర్‌లోగా మన ఊరు మనబడి పనులు పూర్తి కావాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** మన ఊరు మనబడి ప్రగతి పనులు సెప్టెంబరులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం రోజు నూతన సమీకృత కలెక్టరేట్‌లో మన ఊరు మనబడి పనులపై ఆయాశాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మనబడి కింద తొలివిడతలో ఎంపికైన పలు పాఠశాలల పనుల ప్రగతిని జిల్లా విద్యాశాఖ అధికారి, వివిధ విభాగాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు, ఎంఈవోలు, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యా, వైద్యంపై ఎంతో శ్రద్ధ వహిస్తుందని, అందులో భాగంగానే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి ధీటుగా తయారు చేయడానికి మన ఊరు మనబడి కింద మొదటి విడతలో 9123 పాఠశాలలను ఎంపిక చేసిందని, ఇందులో 12 రకాల పూర్తిస్థాయి అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 735 ప్రభుత్వ పాఠశాలల్లో మొదటివిడతగా 260 పాఠశాలలు ఎంపికయ్యాయని, వీటిలో 533 ప్రాథమిక పాఠశాలల నుంచి 159 ప్రాథమిక పాఠశాలలు, 85 ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి 29 ప్రాథమిక పాఠశాలలు, 117 ఉన్నత పాఠశాలల నుంచి 72 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఎంపికైన పాఠశాలలో 30 లక్షలకు పైగా పాఠశాలలు 173 ఉన్నాయని అన్నారు. వీటిలో 36 పాఠశాలల్లో పనులు పూర్త య్యాయని, వీటిని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని పాఠశాలలకు డ్యుయల్ డెస్కులు, గ్రీన్‌చాక్ బోర్డులు, ఎలక్ట్రిసిటి, బౌండరీవాల్, కిచెన్‌షెడ్‌లు, ఫ్లోరింగ్, అదనపు తరగతి గదులు, తాగునీరు, హ్యాండ్‌వాష్, టాయిలెట్స్, రంగులు, మొదలగునవన్నీ రకాల పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 90 శాతం పనులు పూర్తయిన పాఠశాలలు 130 ఉన్నాయని, మిగలిన పాఠశాలల్లో కూడా ఈ సెప్టెంబర్‌లోపు అన్ని పనులుపూర్తి చేసి ప్రారంభానికి సిద్దంగా ఉంచాలని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. త్వరలో రెండోవిడత ప్రారంభించే అవకాశం ఉంటుందని అన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న పనుల నాణ్యతపై శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసు కున్నారు. మిగిలిన అన్ని పనులను సెప్టెంబర్ లోగా పూర్తిచేయడానికి పూర్తిశ్రద్ధ చూపాలని వెల్ల డించారు. ఈ సమావేశంలో వివిధ ఇంజనీరింగ్ అధికారులు శంకరయ్య, అశోక్, గంగాధర్, ఏఈలు, సెక్టోరల్ అధికారి సామల రాజేశ్వర్, మండల విద్యాధికారులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకుంంఠ ధామాలలో

# నీటి సౌకర్యం కల్పించాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలలోని పురపాలక సంఘాలు, గ్రామాలలో ఏర్పాటు చేసిన వైకుంఠాధామాలలో నీటి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోగల సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మిషన్ భగీరథ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జివల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని పురపాలక సంఘాలు, గ్రామలలో వైకుంఠాధామాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ క్రమంలో జిల్లాలోని వైకుంఠధామలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతి వైకుంఠధామంలో నీటి వసతి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా అంతరాయం లేకుండా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పైప్‌లు దెబతిన్న చోట యుద్ధప్రతిపాదికన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి త్రాగునీటి సరఫరాను పున:రుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సి.ఈ. జ్ఞానకుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, మిషన్ భగీరథ ఈఈలు అంజన్ రావు, మధుసూదన్, డి.ఈ.లు, ఏ.ఈ.లు., డివిజనల్ పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్‌పి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

మందమర్రి, ప్రభాతవార్త

శుక్రవారం మందమర్రి పట్టణంలో డిఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీన్ కుమార్ చేతుల మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీన్ కుమార్ మాట్లాడుతూ మన నీళ్లు, మన నిధులు, మన ఉద్యోగాలు అని అధికారంలోకి వచ్చిన బి.ఆర్.ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి సింగరేణి గనుల నుండి వచ్చిన లాభాలను ఈ ప్రాంత అభివృద్ధికి ఉపమోగించకుండా సిరిసిల్ల గజ్వేల్ వంటి ప్రాంతాల అభివృద్ధికి ఉపయోగిస్తుందని ఇక్కడి ప్రాంతాల అభివృద్ధి చెందాక బొందలగడ్డగా మారుతున్నాయని ఇక్కడున్న యువతకు ఉద్యోగాలు లేక చాలా దర్భురమైన పరిస్థితి అనుభవిస్తున్నారని యువతకు రావలసిన ఉద్యోగాలను 10 లక్షల నుండి కోటి రూపాయల వరకు అమ్ముకోవడం జరుగుతుందని అంతేకాకుండా ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టులు, ఓసిలలో మట్టి తీయడం వంటి కాంట్రాక్ట్‌లు అన్ని కూడా ఇతర జిల్లాలకు చెందిన వారికి ఇవ్వడం కమిషన్ల కోసమేనని ఇక్కడ ఉన్న యువతను కాంట్రాక్ట్ లేబర్‌గా మార్చి బానిస బ్రతుకులు బ్రతికే విధంగా చేసిన ఘనత అధికార పార్టీకి చెందుతుందని బొగ్గు నిల్వలు ఉన్న మంచిర్యాల జిల్లాలోని యువతను బానిస బ్రతుకులుగా మార్చి వేరే జిల్లాల వారిని యాజమానులుగా మార్చడం అధికార పార్టీకి చెందుతుందని ఈ ప్రాంతంలో సింగరేణి నిధులతో సరైన హస్పటల్లో, స్కూళ్లు, రోడ్లు నిర్మంచకుండా వచ్చిన లాభాలను వారి సొంత ఖర్చులకు వాడడం అధికార పార్టీకే చెందుతుందని కమిషన్ల కోసమే వాళ్ళ సొంత ఆస్తులను పెంచుకోవడం కోసమే మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ప్రారంభించారని రెండు వేల కంటే ఎక్కువగా పోడు వ్యవసాయం చేసే రైతులు ఉండగా కేవలం 200 మందికి మాత్రమే పట్టాలు పంపిణీ చేశారని 90 శాతం జనాభా కలిగిన బహుజనులు 10 శాతం జనాభా కలిగిన రెడ్లు, రావులు, కమ్మ, మొదలైన అగ్రకులాల వారికి అధికారం అప్పచెపితే ఇలాగే ఉంటుందని రాబోయే ఎన్నికల్లో బహుజనుల అధికారం కోసం పోరాడాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



# కాళేశ్వరం జలాలను శ్రీరాంసాగర్‌లోకి విడుదల చేసిన స్పీకర్ పోచారం, మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంలోఎ భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వరద కాలువ ద్వారా చేరుకున్న గోదావరి జలాలను ముప్కాల్ పంప్‌హౌజ్ ద్వారా ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి కాళేశ్వరం నీళ్లను శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలు విడుదల చేశారు. అంతకుముందు గోదారమ్మకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యుడు



సురేష్‌రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





నిర్మల్ వార్త

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముందు ధర్నా

**- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్**




నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించడం లేదని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో శుక్రవారం రోజు నూతన సమీకృత కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో సరైన మౌళిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ విద్యాశాఖ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పూర్తిస్థాయిలో అందించలేదన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఏఒక్క పోస్టు కూడా భర్తీచేయడం లేదని పేర్కొన్నారు. అంతటా ఇంచార్జి ఎంఈవో, డిఈవోలతోనే విద్యాశాఖ నడుస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెట్టే మధ్యాహ్న భోజనంకు సరిపడా బడ్జెట్ లేకపోవడంతో మెనూనే మార్చారని ఆశ్చర్యపోయామన్నారు. కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడి చేస్తున్నారని, పుస్తకాలు, యూనిఫామ్స్ పాఠశాలల్లోనే బహిరంగంగానే అమ్ముతున్నారన్నారు. కనీస నిబంధనలు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నా విద్యాహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం ఉచిత అడ్మిషన్లను అమలుచేయడం లేదు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. పై సమస్యలన్నీ పరిష్కరించాలని, లేనియెడల పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. పిడిఎస్‌యు నాయకులు దిగంబర్, సంతోష్, లక్ష్మణ్, రాజు, జగన్, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల పోరాట ఫలితమే పోడు పట్టాల పంపిణీ

**- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య**



పెంబి, ప్రభాతవార్త : దశాబ్దాల పోరాట ఫలితంగానే పోడు పట్టాల పంపిణీ జరుగుతుందని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నందిరామయ్య అన్నారు. పెంబి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఆదివాసి పోడు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఏ సమస్యకైనా పోరాట మార్గమే సరైనదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సర్వే చేశారు. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సర్వే నిర్వహించి 11 లక్షల 50 వేల ఎకరాలను గుర్తించి కేవలం నాలుగు లక్షల ఎకరాలకే పట్టాలు పరిమితం చేసిందని అన్నారు. అలాగే శాటిలైట్ మ్యాపుల ద్వారా కొంతమంది రైతులకు అన్యాయం జరిగిందని వెంటనే ఈ శాటిలైట్ పద్ధతిని రద్దుచేయాలని, శాటిలైట్ మ్యాప్ ద్వారా రైతులకు అన్యాయం జరిగిందని, రైతులకు పోడు పట్టాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే గిరిజనేతర పోడు రైతులను విస్మరించడం సరికాదని, వెంటనే గిరిజనేతర పోడు రైతులకు కూడా పోడు పట్టాలు పంపిణీ చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు పట్టాల పంపిణీ జరిగిన సంతోష సమయంలో పట్టా హక్కులు పొందిన వివిధ గ్రామాల పోడు రైతులు పట్టాల కోసం ఆదివాసుల తరపున పోరాడిన నందిరామయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ గ్రామాల పోడు రైతులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపికెఎస్ పెంబి మండల నాయకులు మండవి కోషరావు, మండావి సూర్యరావు, జ్ఞానేశ్వర్, జంగు మాధవ్‌రావు, సోనేరావు, లక్ష్మణ్, బాబురావు, మానిక్‌రావు, నాగేష్, ఆడ లక్ష్మి, కొడపల లక్ష్మిబాయి, చంద్రకళ, వివిధ గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## ముధోల్ కాంగ్రెస్ గూటికి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ముధోల్ నియోజకవర్గంలో రోజు రోజుకు రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈమేరకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రేతో ఫోన్‌లో నారాయణరావు పటేల్ ఉన్నట్లు సమాచారం. ఒకవేళ అన్నీ అనుకూలిస్తే శ్రావణమాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారని అనుచర వర్గాలు చెబుతున్నారు. ముధోల్‌లో ఎమ్మెల్యేగా రాజకీయ అనుభవం ఉన్న నారాయణరావు పటేల్ మళ్లీ రాజకీయంగా రానున్న నేపథ్యంలో తాలూకాలో ఈసారి జరుగబోయే ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయంటూ రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణరావు పటేల్ ఎన్సీపి పార్టీ నుంచి పోటీచేశారు. ఇప్పటికే కర్ణాటక ఫలితాలలో కాంగ్రెస్ విజయం సాధించడంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడుతుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఉత్తమ సేవలతోనే గుర్తింపు

కుభీర్, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కుభీర్‌లోని ఎంపిడివో కార్యాలయంలో అటెండర్‌గా సేవలందించి జూన్ 31న పదవి విరమణ పొందిన లక్ష్మీబాయి విరమణ పొందారు. కాగా మండల అధ్యక్షురాలు తూము లక్ష్మీబాయి, జడ్పీటీసి అల్కాతాయి సంజయ్, కార్యాలయ సిబ్బంది మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు శుక్రవారం పదవి విరమణ ఆత్మీయ అభినందన సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా పదవి విమరణ చేసిన లక్ష్మీబాయికి శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆమె చేసిన సేవలను కొనియాడుతూ మిగిలి ఉన్న శేష జీవితం సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో గడపాలని దేవుని ప్రార్థించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విశ్వంబర్ సూపరిండెంట్ నవనీత్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు దత్తుహరి పటేల్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, మండల అధ్యక్షుడు ఎన్నిల అనీల్, మాజీ జడ్పీటీసి శంకర్ చవాన్, ఎంపిడివో రామారావు, మండల కార్యాలయ ఉపాధిహామీ, పంచాయతీ కార్యదర్శులు, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు ఉన్నారు.



## కూచాడి శ్రీహరిరావుపై జయహో జై శ్రీహరన్న పాట ఆవిష్కరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ నియోజకవర్గ ఉద్యమ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచాడి శ్రీహరిరావుపై రూపొందిన జయహో జై శ్రీహరన్న అనే పాటను ఆవిష్కరణ కార్యక్రమం ఆయన నివాసంలో అభిమానుల సమక్షంలో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిరావుతో పాటు సారంగాపూర్ జడ్పీటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, అర్జుమన్, అజార్, టిపిసిసి మైనార్టీ జనరల్ సెక్రటరీ, ఇమ్రాన్ ఉల్లా కౌన్సిలర్ వాజిద్ అమ్మద్‌ఖాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి, నాందేడపు చిన్ను, గాజుల రవికుమార్, గణేష్, భుజంగ, శ్రీనివాస్‌రెడ్డి, పత్తి విష్ణుతేజ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలని నిర్మల్ నియోజకవర్గ ఓటరు జాబితా నమోదు అధికారి బి.స్రవంతి అన్నారు. శుక్రవారం రోజు అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లైమ్స్, అబ్జెక్షన్స్ ఫారం 6,7,8 వాటి గురించి వివరించారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా , పొరపాట్లు లేకుండా పారదర్శకంగా తయారుచేయుటకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ

కడెం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు పోడు భూములకు పట్టాల పంపిణీ జాతర జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర రేఖా నాయక్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఎస్కే ఫంక్షన్‌హాల్‌లో కడెం మండల గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేఖానాయక్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖా నాయక్ మాట్లాడుతూ అటవీ భూమి హక్కుల పోరాటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్వస్తి పలికిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కడెం మండలంలో 750 మంది పోడు భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పోడు భూముల సమస్యను సీఎం కేసీఆర్ పట్టాలిచ్చి పరిష్కరించారని తెలిపారు. రైతు సంక్షేమం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్, మండల ప్రజా నాయకులు, పోడు రైతులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతీ మొక్క సంరక్షించబడాలి: జెడ్పీ సీఈవో



**చుంచుపల్లి, జూలై 7 - ప్రభాతవార్త:** ప్రతీ మొక్క సంరక్షించడాలని, ఇందుకోసం తగిన చర్యలు చేపట్టాలని జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత అన్నారు. మండలంలో శుక్రవారం డ్రైడే సందర్భంగా ఆమె పర్యటించారు. నందాతండా, రామాంజనేయకాలనీ, వెంకటేశ్వరకాలనీ గ్రామ పంచాయతీల్లోని నర్సరీలను సందర్శించి ప్రతీ మొక్క రక్షింపబడాలని, నర్సరీల్లో ఎదిగిన మొక్కల తరలింపు, గ్రేడింగ్ తక్షణం నిర్వహించాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ఫ్రైడే డ్రైడే, మంగళవారం డ్రైడే కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటిస్తూ వర్షపు నీరు నిల్వ ఉన్న చోట తక్షణం ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. సైడ్ కాలువలు తక్షణ పూడిక తీసి బ్లీచింగ్ చల్లించాలని అన్నారు. ఆమె వెంట ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఈజీఎస్ ఈసీ పిల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు జరునపల రవికుమార్, అజ్మీరా ఇందిరా, బొల్లం వసంత పాల్గొన్నారు.

## జనం మెచ్చిన ప్రజా వైద్యులు నాగరాజు

**కొత్తగూడెం, జూలై 7 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ జనం మెచ్చిన ప్రజా వైద్యుడిగా డాక్టర్ నాగరాజు పేరుతెచ్చుకున్నారని, ఆయన సేవలు మరింత విస్తరించేందుకు ముందుకు రావడం అభినందనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని నాగరాజు ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ నాగరాజును శాలువ కప్పి సన్మానించి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వైద్య విద్య వ్యాపారంగా మారిన ప్రస్తుత పరిస్థితిలో డాక్టర్ నాగరాజు అందుకు భిన్నంగా మధ్య తరగతి వర్గాలకు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవలందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ సురేష్‌బాబు, వై.శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, బోయిన విజయకుమార్, అజీజ్, డాక్టర్ రమేష్, ఎంపీ చౌదరి, తాటిపల్లి శంకర్‌రావు, మద్దెల శివకుమార్, నర్సింహారావు, రవి, గుత్తుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## కూనంనేని అరెస్టుపై పెల్లుబడికిన నిరసన

**కొత్తగూడెం, జూలై 7 - ప్రభాతవార్త:** విభజన చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ కక్షతో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న నరేంద్రమోడీకి తెలంగాణ గడ్డపై అడుగుపెట్టే నైతిక హక్కు లేదని, గడిచిన తొమ్మిదేళ్లలే తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని నిలదీస్తున్న తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పి ఇక్కడ పర్యటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రశ్నించారు. విభజన హామీలను విస్మరించి మోడీ తెలంగాణ పర్యటిస్తున్న సందర్భంగా వరంగల్‌లో సీపీఐ చేపట్టిన నిరసన కార్యక్రమంలో కనంనేని, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఇతర నాయకుల అరెస్టును నిరసిస్తూ సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో నల్ల దుస్తులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై బైటాయించి పొర్లు దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. విభజన చట్టంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా లాంటి హామీలను నెరవేర్చకుండా కేంద్రం తెలంగాణ పట్ల వివక్షత చూపుతుందన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ పేరిట ప్రజలపై గుదిబండ మోపుతున్నారని, లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పోరేట్ భక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ నిరసనలో గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేషన, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, ప్రజా సంఘాల నాయకఉలు పాల్గొన్నారు.



## కార్మికుల సమ్మెకు తాటి సంఘీభావం

**ములకలపల్లి, జూలై 7:**



ములకలపల్లి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ములకలపల్లి మండలంలో పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి వారి న్యాయమైన కోర్కెలను తీర్చాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వీపర్లకు రూ.15,600, బిల్‌కలెక్టర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లకు రూ.19,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంగళిగుట్టలో నవీన్ కుమారుడిని పరామర్శించారు. వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం బోనాల వేడుకలో పాల్గొని అమ్మవారికి తాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాకాలంలో రైతులు పండించిన పంటలు పుష్పలంగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైటి రాజేష్, కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కోరంపల్లి చెన్నారావు, పాలకుర్తి రవి, సత్యనారాయణ, శెనగపాటి రవి, జహీర్, సోయం చిన్నారి, దుగ్గి సంపత్, రాజు, సూర్యనారాయణ, రాజు, కోంద్రు బాలకృష్ణ, జయరామ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పోడు పట్టాలిస్తున్నాం... బీఆర్ఎస్‌కి మద్దతు తెలిపి కేసీఆర్‌కు అండగా ఉండండి

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

**పాల్వంచ, జూలై 7 - ప్రభాతవార్త:** పోడు పట్టాలిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపి కేసీఆర్‌కు అండగా ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక పాత ఆర్డీవో కార్యాలయం ఆవరణలో గిరిజన రైతుల పోడు భూములకు అంగరంగ వైభవంగా వనమా పట్టాలు అందజేశారు. కోడిపుంజుల వాగు,యానంబైలు, పునుకుల, ప్రభాత్‌నగర్, సూరారం, బసవతారకం కాలనీ, రంగాపురం, తోగ్గూడెం, దంతెలబోర పంచాయతీలకు చెందిన 374 మంది లబ్దిదారులకు 834 ఎకరాలకు పోడు భూములకు పట్టాలు ఇచ్చారు. ప్రతీ ఒక్క రైతుకు రైతుబందు, రైతుబీమా వర్తిస్తుందని అన్నారు. రాష్ట్రంలో 4.60 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్ల కల, ఎన్నో ఏళ్ల ఆరాటం, ఎన్నో ఏళ్ల పోరాటం ఈనాడు నెరవేరిందన్నారు. పోడు పట్టాలకు సర్వహక్కులు లభిస్తాయన్నారు. పోడు రైతులకు త్వరలోనే త్రీఫేస్ కరెంట్, గిరివికాసం పథకం కింద వంద శాతం సబ్సిడీతో మోటార్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎంపీడీవో అప్పారావు, ఏవో శంభోశంకర్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ సరస్వతి, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, మహిపతి రామలింగం, మండె వీరహన్మంతరావు, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, మంతపురి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## ఉమెన్ సేఫ్టీ పై అవగాహన

**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త**



పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీపై చైతన్య పరిచేందుకు గ్రీన్ వుడ్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, పోలీస్, షీ టీమ్స్ ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని అన్నారు. అదేవిధంగా చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సూచనలు అందించారు. ఆన్‌లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుట, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పై, సేఫ్టీలపై అవగాహన ఉండాలని, మీ తల్లిదండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంప్

**పాల్వంచ, జూలై 7 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నడుస్తున్న జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాల్వంచ ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజలకు, దళితులకు, గిరిజనులకు పూర్తి స్థాయిలో అత్యున్నత వైద్యం అందించాలనే ఉద్దేశంతో పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి వచ్చిన కార్పోరేట్ వైద్యుల నేతృత్వంలో మొబైల్ హెల్త్ క్లీనిక్ ద్వారా వివిధ రకాల డాక్టర్లు, ల్యాబ్ టెక్నీసియన్లు, ఎక్స్‌రే టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులతో పాల్వంచలో నివసిస్తున్న వారి వద్దకే వెళ్లి హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి అవసరమున్నటువంటి వివిధ రకాల పరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్, టీడీపీ రాష్ట్ర నాయకుడు కనగాల అనంతరాములు, ఆలకుంట శోభన్, కడలి సత్యనారాయణ, గండికోట సురేష్, దశ రాజు పాల్గొన్నారు.

## జీఎం పర్సనల్‌ను కలిసిన జాతీయ కార్మిక సంఘాల నాయకులు

**కొత్తగూడెం, జూలై 7 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్‌కు చెందిన నాలుగు జాతీయ సంఘాల నాయకులు సింగరేణి జీఎం పర్సనల్ బి.హనుమంతరావును కలిసి మెమోరాండం అందించారు. 13.6.2023న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు కార్మికుల సమసనయల పరిష్కారం కోసం అన్ని జేబీసీసీఐ యూనియన్లకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని చెప్పినా యాజమాన్యం నేటికీ కూడా ఫీల్డ్ ఆఫీసర్లకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకపోవడం అన్యాయమని అన్నారు.

# పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చర్యలు

## సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చాహత్





**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త**

గిరిజన వసతి గృహాలు, పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిలాళ్ల గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మతో కలిసి ప్రధానోపనాధ్యాయులు, వసతి గృహాల వార్డెన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజెక్టు అధికారి మాట్లా డుతూ జిల్లాలోని గిరిజన వసతి గృహాలు పాఠశాలలో విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏటిడబ్ల్యూఓను వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందించే వాంన్వా వరిశీలించి నివేదిక అందించాలని అదేశించారు. సీఆర్‌టిల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏమైనా మరమ్మతులు ఉంటే సరి చేసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, వజతి గృహాలలో 100 శాతం విద్యార్థులు ఉండేలా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ పై కనీస జ్ఞానం అందించాలని, క్యాలెండర్ సంవత్సరం ప్రకారం విద్యార్థులకు విద్య బోధన చేయాలని, బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని తెలిపారు. త్వరలోనే డైట్ బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరుపై అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల వార్డెన్‌లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధి

## ... జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు



**కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :**

రోడ్లు బాగుంటేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. మారుమూల గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించడమే ముఖ్యమంత్రి కేసిఆర్ ధ్యేయమని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతీ పల్లెకు రోడ్డు వేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా మండలంలోని చింతగూడ గ్రామంలో ఎఫ్ఎస్‌సి నిధులు 3 లక్షల రూపాలయతో కొదురుపాక పెంటయ్య ఇంటి నుండి గుండాల మల్లయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, ఉప సర్పంచ్ ఆనంద్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల కోఆప్షన్ మహబూబ్‌ఖాన్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, బీఆర్ఎస్ నాయకులు కలీం, రమేష్‌గుప్తా, లెండుగురె నాందేవ్, శ్యామ్‌రావు, అశోక్, వెంకన్న, బాబుల్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరి ఫలితాల విడుదల

## ... 8 నుండి కళాశాల లాగిన్లలో మెమోలు

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**

ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం సప్లమెంటరి పరీక్ష ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు జారీ చేసిన ఫలితాల వివరాల ప్రకారం జిల్లాలోని ఇంటర్ ద్వితీయ సం. జనరల్ విద్యార్థుల్లో 623 మంది పరీక్షలకు హాజరు కాగా 360 మంది ఉత్తీర్ణుయ్యారని 58 శాతం ఉత్తీర్ణతతో కుమ్రం భీం జిల్లా రాష్ట్రంలో ఏడవ స్థానంలో నిలిచిందని అన్నారు. ద్వితీయ సం. ఒకేషనల్ ఫలితాల్లో 115 మందికి 55 మంది ఉత్తీర్ణత 48 శాతం సాధించారని ప్రథమ సం. జనరల్ ఫలితాల్లో 1248 మంది విద్యార్థులకు గాను 763 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 59 ఉత్తీర్ణత ప్రథమ సం. ఒకేషనల్ ఫలితాల్లో 113 మంది విద్యార్థులను గాను 65 మంది ఉత్తీర్ణత సాధించారని 58 ఉత్తీర్ణత. విద్యార్థులు ఫలితాల మెమోలను (కలర్) కళాశాల లాగిన్లలో మరియు బోర్డు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. జూలై 12వ తేదీలోపు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా రీ కౌంటింగ్ రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఆదర్శ కళాశాల విద్యార్థులు

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**




జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థిని బూరం అక్షయ, కొప్పుల హర్షిత ప్రథమ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియెట్ అడ్వాన్స్ సప్లమెంటరి ఫలితాల్లో కళాశాలకు చెందిన ఎంపిపి విద్యార్థులు అక్షయ, హర్షిత ఇంప్రూమెంట్ ద్వారా 470 మార్కులకు గాను 464 మార్కులతో రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకు సాధించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తాచాటిన విద్యార్థులను ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు అభినందించారు.

# మైక్రో ఆర్టిస్టును సన్మానించిన వాంకిడి జడ్పీటిసి అజయ్

**వాంకిడి ,ప్రభాతవార్త :**



సాయితేజ (మైక్రో ఆర్టిస్ట్) పెన్సిల్ మీద భారతదేశ పటాన్ని 3ఎంఎం ఎత్తుతో అతి తక్కువ సమయంలో చిత్రీకరించనందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో పేరు నమోదు చేశారు. ఈ సందర్భంగా సాయితేజను జడ్పీటిసి అజయ్‌కుమార్ మరియు బంబారా సర్పంచ్ ఆయుబ్, సరండి సర్పంచ్ కమలాకర్ బీఆర్ఎస్ నాయకులు అశోక్, గౌరయ్య, పటేల్, కృష్ణా ఘనంగా సన్మానించారు.

కుమురంభీం ఆసిఫాబాద్
వార్త

# రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థిని ఉమ్ముల్ ఖైర్ మలేహా

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**




కాగజ్‌నగర్ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థి ఉమ్ముల్ ఖైర్ మలేహా ప్రథమ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 1వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ హనోక్‌కుమార్ తెలిపారు. శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియెట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరి ఫలితాల్లో కళాశాలకు చెందిన (ఎం.డి నిజాముద్దీన్ హెచ్ఎం (బ్రిక్స్) కూతురు ఉమ్ముల్ ఖైర్ మలేహా ఇంప్రూమెంట్ ద్వారా 440 మార్కులకు గాను 438 మార్కులతో రాష్ట్ర స్థాయి 1వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థినిని ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితులకు అప్పగించిన వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్

**వాంకిడి,ప్రభాతవార్త :**



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా వాంకిడి పోలీసులు స్వాధీనం చేసుకొని బాధితుడికి అప్పగించారు. గురువారం వాంకిడి మండలం ఖమానా గ్రఆమానికి చెందిన పందిర్ల పెంటయ్య మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. వాంకిడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన వాంకిడి పోలీసులు విచారణ చేపట్టి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని తిరిగి పెంటయ్యకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే మరియు గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సీఈఐఆర్ (సెంటర్ ఎక్వీప్మెంట్ ఐటెంటిటి రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని తద్వారా కోల్పోయిన ఫోన్‌ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్‌ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. బాధితులు సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె

**సిర్పూర్(టి),ప్రభాతవార్త :**

సిర్పూర్ (టి) మండలంలోని ఆయా గ్రఆమ పంచాయతీలో పనిచేస్తూ కార్మికులు శుక్రవారం రోజున ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేస్తూ పంచాయతీ కార్మికులను జీవో నెం. 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టిపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని తెలిపారు. కనీస వేతం రూ. 19 వేలకు పెంచాలని, కార్మికులు విధి నిర్వహణలో మరణించినట్లయితే వారి కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో గణేష్, భార్గవ్, మారుతి, మాజీత్ రాజమల్లు, చంద్రయ్య, ఎర్రయ్య, ప్రమోద్‌కుమార్, రాజేందర్, రాజవ్వ, తార, సంజీవ్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్‌డీఏ పీడీ కిషన్‌ను సస్పెండ్ చేయడం సరికాదు

**-టీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: డీఆర్‌డీఏ పీడీ కిషన్‌ను సస్పెండ్ చేయడం సరికాదని టీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శుక్రవారం అంబేద్కర్ భవనంలో టీఎంఆర్‌పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించినటువంటి టెలికాన్ఫరెన్స్ లో గైర్హాజరు అయ్యారు అనే సాకుతో ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ సుల్తానీయా డీఆర్‌డీఏ పీడీ కిషన్‌ను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ సుల్తానీయా డీఆర్‌డీఏ పీడీ కిషన్ సస్పెన్షను తిరిగి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కత్తి గంగాధర్, జిల్లా కార్యదర్శి తార రవికుమార్, జిల్లా నాయకులు జాంలే నాందేవ్, సిందే సంజయ్, భూమన్న, ఆకాష్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

జైనథ్, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పని చేసే కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జైనథ్ మండల కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఎదుట సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జైనథ్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పిడుగు స్వామి యాదవ్ మాట్లాడారు. కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వ వివక్షత పూరిత వైఖరిని విడనాడాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## బహుజనుల ఆత్మగౌర సభను విజయవంతం చేద్దాం

తలమడుగు, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో, రుయ్యాడి గ్రామంలో బీఎస్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తెర్ల లక్ష్మణ్ యాదవ బహుజనుల ఆత్మగౌరవ సభ పోస్టర్లను నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈనెల 17న ఇచ్చోడ మండల కేంద్రం షార్ప్ గార్డెన్‌లో నిర్వహించే బహుజనుల ఆత్మ గౌరవ సభ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రానున్నారని తెలిపారు. ఈ సభకు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఈసభను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బోకంటి అశోక్, గంగన్న, అరవింద్, గొంటి ముక్కుల ప్రసాద్, వినోద్, రాములు పాల్గొన్నారు.

## మూతబడిన భారత్ పెట్రోల్ పంపు

**-ఇబ్బందుల్లో వినియోగదారులు**

నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ పంపు నిర్మానుష్యంగా మారింది. మండల కేంద్రంలోని గల ఏకైక పెట్రోల్ పంపు సేలను అందించక పోవడం వల్ల ప్రజలకు ఇంధన అసౌకర్యం ఏర్పడింది. ఎన్‌హెచ్44కు అనుకొని ఉన్న భారత్ పెట్రోల్ పంపు సేవలు అందించక పోవడంతో బ్లాక్‌లో ఇంధన విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్థానిక ప్రజలకు వేరే దారి లేక బ్లాక్‌లో అమ్ముడు పోయే ఇంధనాన్ని కొనడం తప్ప ఇంకో మార్గం లేకుండా పోయింది. పంపు సేవలు అందించక పోవడం వల్ల వాహనదారులు బ్లాక్‌లో అమ్మే ఇంధనాన్ని తమ వాహనాలకు వాడడం వల్ల వాహనాలు వాడడం వల్ల వాహనాలు మైలెజ్‌ను కోల్పోతున్నాయని అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి భారత్ పంపు యాజమాన్యం ఇంధన అసౌకర్యం తొలగించాలని స్థానికులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ నూతన ఇంద్రవెల్లి మండల అధ్యక్షులుగా నియామకం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:





మండలంలోని కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు ముకాడే ఉత్తమ్, పట్టణ అధ్యక్షులుగా ముకాడే ఉత్తమ్, పట్టణ అధ్యక్షులుగా జహీర్‌ను కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ నియమించిందని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈసందర్భంగా నూతన మండల అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తలకు తప్పకుండా గౌరవం దక్కుతుందన్నారు. ఈ మేరకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## మందకృష్ణ మాదిగ వల్ల జాతికే ఉన్నతమైన పేరు

**- జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: మందకృష్ణ మాదిగ వల్ల జాతికే ఉన్నతమైన పేరు వచ్చిందని జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండాను స్థానిక నాయకులు ఆవిష్కరించి బరంపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు సంకపాక మహేందర్ మాదిగ పులిపాక రవి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేస్ మాదిగ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ప్రేమేందర్ మాదిగ, తలమడుగు అధ్యక్షులు సురేష్ మాదిగ, ఆశన్న మాదిగ, శేఖర్, మాదిగ ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, ఆరేపల్లి గణేష్ మాదిగ, బొల్లారపు నంద కిషోర్ మాదిగ పాల్గొన్నారు.

## హక్కు పత్రాల పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త: తలమడుగు మండలంలోని ఝురి గ్రామంలో శుక్రవారం అటవీ హక్కు పత్రాలను జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా 106 మంది గిరిజనులకు పత్రాలు అందజేశారు. అనంతరం జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడారు. గత 15 సంవత్సరాల నుంచి గిరిజనుల పోరాటంతో ఈరోజు పట్టాలు రావడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ దివ్య మాదవ్, సర్పంచ్ రఘునాథ్, ఎంపీఓ దిలీప్, ఏఈఓ రమేశ్, మాజీ సర్పంచ్ జనక్ పటేల్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సెక్రటరీ వినోద్, కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఈ ప్రకాష్‌రావు, సుంకిడి, ఎంపీటీసీ వెంకన్న, పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఉద్యాన నర్సరీలకు పూర్వవైభవం

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, బెల్లంపల్లి, భీమారం, జంబుగా నర్సరీలకు పూర్వ వైభవం చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు హార్టికల్చర్ అధికారి గుడిమల్ల సందీప్ కుమార్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని జంబుగా, మంచిర్యాల జిల్లాలోని భీమారం, బెల్లంపల్లి ఉద్యాన నర్సరీలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కాన్య శ్రీ, అంజన్న, రాజేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా అబుజార్ యపై జన్మదిన వేడుకలు

ఉట్నూర్, ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అబుజార్‌యపై జన్మదిన వేడుకలు శుక్రవారం జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ ఉట్నూర్‌లోని తమ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి జడ్పీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అబుజార్ యపై కేక్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఉట్నూర్ వైస్ ఎంపీపీ సలిముద్దీన్, జీవ వైవిధ్య కమిటీ సభ్యులు, మర్సుకోల తిరుపతి, దావుల రమేశ్, ప్రశాంత్, కాటం రమేశ్, పాండు, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# విఏలకు సెర్ప్ కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

జగిత్యాల,ప్రభాతవార్త :
తెలంగాణ పేదరిక నిర్మూలన సంస్థ టిసెర్ప్ కార్యక్రమాలకు సంబంధించి అమలు చేయుచున్న వివిధ కార్యక్రమాల గూర్చి శుక్రవారం మండల సెర్ప్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బ్యాంక్ లింకేజిలో ఏ నెలకు ఆ నెల టార్గెట్ ప్రకారం యంసిపిలు చేసి అర్హులైన సంఘాలకు రుణాలు ఇవ్వాలని, అట్టి తీసుకున్న ఋణాలతో సభ్యులు ఆర్థిక వనరులు వచ్చే ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు, ఎంటర్ ప్రైజెస్ యూనిట్లు ఏర్పాటు చేయించాలని, మహిళ రైతులతో రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేయాలని తద్వారా రైతులే వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం స్వంతంగా ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని, ఇంకా విఓఏలు ప్రతి సమాచారం



వారి లాగిన్‌లో రెగ్యులర్‌గా ఎంట్రీ చేయాలని, బ్యాంక్ లింకేజి రుణాలు సక్రమంగా వాయిదాలు బ్యాంకులో చెల్లించే విధంగా చూడాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఇజియం ద్వారా ఉచిత శిక్షణలు ఇప్పించి ఉపాధి కల్పించడం జరుగుతుందని, స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో భాగంగా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి యజమాని ఇంకుడు గుంతలు, కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయించాలని, స్త్రీనిధి రుణాలు, రికవరీ టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కూర గాయల విత్తనాల ప్యాకేట్స్‌ని మండల సమాఖ్య తరపున విఓఏలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా బ్యాంక్ లింకేజి ఎపియం రమాదేవి మండల ఎపియం వి.గంగాధ ర్,సిసిలు పి.గంగా రాం ,పి.విద్యా సాగర్, బి.రవీంధర్, సిహెచ్ సంతోష్, సినిధి మేనేజర్ రాణి, సమాఖ్య కార్యదర్శి భారతి, రెండు మండలాలకు చెందిన గ్రామాల గ్రామ ఐక్య సంఘ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ఆరోగ్యం పై జాగ్రత్తలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్కేపి ఓసి నందు ఏరియా హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డా.లోక్‌నాథ్ రెడ్డి ఉద్యోగులకు వర్షాకాలంలో ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ సురక్షతమైన నీరు, ఆహారం కోసం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, అదేవిధంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల, నివారణ చర్యలు గుండెపోటు, అలాగే బి.పి. షుగర్‌తో బాధపడే ఉద్యోగులు తప్పనిసరిగా మందులు వాడాలని, ప్రతి నెల చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపి ఓసి మేనేజర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :
కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ కాగజ్‌నగర్ టౌన్ ఏఈ కమలాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవి సబ్‌స్టేషన్ నెలవారి మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



వర్షాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక డైస్ కార్యాలయంలో జాతీయ కీటక జనిత కార్యక్రమంపై శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని తెలిపారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశ్వాల మేరకు ప్రతీ మంగళ, శుక్రవారంలో ఫ్రైడే -డ్రై కార్యక్రమాలను యధావిధంగా నిర్వహించాలని ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో ఐఆర్‌ఎస్ స్ప్రే పిచికారి చేయించాలని ఎప్పటికప్పుడు జ్వరంతో బాధపడుతున్న వారి రక్తనమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతీ కార్యక్రమం జయప్రదం చేసేలా ప్రతీ ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్యులు, పర్యవేక్షకులు, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## గుంజపడుగులో బిఆర్‌ఎస్ గ్రామ శాఖ విభాగ సమావేశం

గొల్లపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తూర్పటి అంజయ్య ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ విభాగ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఒరుగంటి అశోక్‌రావు, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు బొల్లం రమేష్, బిసి సెల్ మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ఎరవేని రమేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను వచ్చే ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, గెలుపే లక్ష్యంగా గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు

## గ్రామ పంచాయతీల నిరవధిక సమ్మె

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సదర్భంగా సీఐటియూ జిల్లా ఉపాధ్యాక్షులు ముంజం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, జీవో నెం. 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని , మల్టిపర్పస్ విధానం రద్ద చేయాలని, కారోబార్, బిల్లు కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ,ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ. 25 లక్షలు నష్టపరిహారం అందించాలని పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కొనసాగుతున్న సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ నాయకులు బూరం రమేష్, చేన్‌రావు, ధర్మయ్య, రాజ్‌కుమార్, భాగ్య, ధర్మయ్య, పెద్ది సాయి, జనార్ధన్, నాగేష్, పావని, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమణను పరామర్శించిన పొన్నం ప్రభాకర్

### ఎల్‌జి రామ్‌కు నివాళులర్పించిన మాజీ ఎంపి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్‌జి రామ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ పార్లమెంట్ ఘనంగా నివాళులర్పించి రమణతో పాటు సోదరులు శేఖర్, శ్రీనివాస్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. పొన్నం ప్రభాకర్ వెంట సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు ఆది శ్రీనివాస్, జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమాటాల శ్రీనివాస్ తదితరులున్నారు.

## జ్యోతి స్కూల్లో స్వాగతోత్సవ్ వేడుకలు

జగిత్యాల,ప్రభాతవార్త :
జగిత్యాల పట్టణంలోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్‌లో స్వాగతోత్సవ్ 2కె23 పేరిట వేడుకలు నిర్వహించి పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులను వారి తరగతి ఉపాధ్యాయులు పూల గుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా చేరిన విద్యార్థులు వారి సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అదే విధంగా కొత్తగా చేరిన విద్యార్థులు వారి అనుభూతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి కిరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, అజితారావు పాల్గొన్నారు.

## బీసిల రుణ పథకం త్వరగా అందేలా చూడాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసిలకు అందజేయనున్న లక్ష రూపాయలు రుణ పథకం త్వరగా అందేలా చూడాలని పలు సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావును కోరారు. శుక్రవారం జిల్లా సమీకృత భవనంలో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ, ఐక్య సంగం, ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు మాట్లాడూ బీలకు అందించే రుణ పథకంలో నిధులు మంజూరు చేసి అందుకోవాలని కోరారు. అదే విధంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో భాస్కరాచారి, వేణుగోపాల చారి, సురేష్‌చారి, అశోక్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

## ll నుండి సదరం వైద్య శిబిరాలు

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :
ఈనెల 11 నుండి 20 వరకు సదరం శిబిరాలను ఏర్పాటు చేయ నున్నట్లు సంబంధిత ప్రాజెక్టు మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11న మూగ, చెవిటి, 13న కంటి చూపు, 18న ఎముకలు, 20న మానసిక వైకల్యం వారి కోసం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసపత్రిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత పీహెచ్‌సిలో పరీక్షలు చేయించుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాలంలో చెల్లించాలి

ధర్మపురి,ప్రభాతవార్త :
రైతులు వ్యవసాయ సాగుకోసం తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వివిధ రైతులకు రూ.17 లక్షల రుణాలను పంపిణీ చేశారు. బావి తవ్వకం, పైప్‌లైన్ ఏర్పాటు కోసం ఇట్టి రుణాలను సదరు రైతులు తీసుకోగా అయ్యోరి రాజేష్ పాల్గొన్నారు.

## నా కొడుకును చదివించండి

### నిరుపేద తల్లిదండ్రుల వేడుకోలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా గొల్లపల్లి గ్రామానికి చెందిన చెందిన కొంద్ర సతీష్ తన ఉన్నత చదువులు కొనసా గించడానికి దాతల కోసం ఎదురుచూస్తున్నాడు. కాగా సతీష్ ఒక దళిత నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. వారి తల్లిదండ్రులు కాయకష్టం చేసి ఇన్ని సంవత్సరాలు 10వ చదివించాలని, దాతలు సహాయం చేయాలని, చదువు కొనసాగాలంటే రూ.70 వేల విలువగల ల్యాప్‌టాప్‌ను అందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. సహాయం చేయదలచిన దాతలు ఫోన్ నంబర్ 6302858824 కు ఫోన్ చేయాలని వేడుకుంటున్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట పి.డి.ఎస్.యు నిరసన

**-సూపరింటెండెంట్ విజయానందంకి వినతి పత్రం అందజేత**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

కలెక్టరేట్ వద్ద నరిసన సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి చరణ్, డి.శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా కూడా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదు. విద్యాశాఖ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పూర్తిస్థాయిలో అందించలేదు. ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న ఏ ఒక్క పోస్టును కూడా ప్రభుత్వం భర్తీ చేయలేదు. అంతటా ఇంచార్జి ఎంఈఓ, డిఈఓలతోనే విద్యాశాఖ నడుస్తుంది. ప్రభుత్వ




పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజనానికి సరిపడా బడ్జెట్ లేక మెనూనే మార్చారు. ఇదిలా ఉంటే కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడి చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫామ్స్ పాఠశాలల్లోనే బహిరంగానే అమ్ముతున్నారు. కనీస నిబంధనలు పాటించకుండా పాఠశాలలు నిర్వహిస్తూ విద్యా హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహ రిస్తు న్నారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో 25శాతం ఉచిత అడ్మిషన్లను అమలు చేయడం లేదు. ప్రైవేటు స్కూళ్ళలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. కాబట్టి పై సమస్యలన్ని పరిష్కరించాలని పి.డి.ఎస్యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుంది. లేఇనయెడల దశలవారీగా ఉద్య మాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చ రిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్య క్రమంలో పిడిఎస్యు జిల్లా నాయ కులు డి.రాజ్ కుమార్, కే.,మనోహార్ సిద్దార్థ, అజిత్, రాహుల్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# సాకారమైన పోడు రైతుల కల

**- హక్కుదారులకు పోడు పట్టాల పంపిణీ**

**- ఆదివాసిల హక్కుల కోసం పోరాడిన కుమ్రం భీం ఆశయ సాధనకు సీఎం కేసీఆర్ కృషి**

**- ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్**

పెంబి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** పెంబి మండల కేంద్రంలో 1065 పోడు పట్టాలనఉ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాల సమస్యను సీఎం కేసీఆర్ పరిష్కరించారంటూ వెల్లడించారు. అర్హులైన గిరిజనులందరికీ కూడా పోడు భూముల పట్టాలు అందజేస్తామని, ఎవరూ దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంబి మండలానికి చెందిన 1065 మంది పోడు రైతులకు 5 వేల 141 ఎకరాల భూమి పట్టాలనఉ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆదివాసిల హక్కుల కోసం పోరాడిన కుమ్రం భీం ఆశయ సాధనకు సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని, జల్ జంగల్ జమీన్ స్ఫూర్తితో అడవి బిడ్డలను అన్న దాతలుగా చేసి భూమి హక్కులను కల్పిస్తు న్నామని ఎమ్మెల్యే రేఖా నాయక్ వెల్ల డించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,05601 ఎకరాల భూమిని 1.51 లక్షల మంది



అడవి బిడ్డలకు పోడు పట్టాలను పంపినీ చేస్తున్నామని తెలిపారు. ఇకపై పోడు భూములకు రైతుబంధు కూడా ఇస్తామన్నారు. గిరి వికాసం పథకం ద్వారా గిరిజన రైతులకు మేలు చేస్తున్నామని, పట్టా దారులు తమ భూముల్లో బోర్లు వేసుకునేందుకు ఈ పథకం ద్వారా ఆర్థికసాయం అందజేస్తామని వెల్లడించారు. త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తామని, హక్కు దారులు తమ భూములు అమ్ముకోవడానికి వీలు లేదని, వారసులకు మాత్రమే పోడు భూము లపై హక్కులు ఉంటాయని వెల్లడించారు. ఆదివాసిల అభివృద్ది కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. తొమ్మిదేళ్లలో ఏజెన్సీలోని గ్రామాలు ఎంతో అభివృద్ది జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీధర్, ఎంపిడివో సుధాకర్, ఎంపిపి కవిత, జడ్పిటిసి జానుభాయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నరేంధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గంగారెడ్డి, ఎఎంసి మాజీ చైర్మెన్ పుప్పాల శంకర్, సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, తానాజీ సుదర్శన్, రాజు, మాజీ ఎంపిటిసి ఆరె రాజేంధర్, నాయకులు విలాస్, సొన్న రాజేంధర్, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, మండల గ్రామాల ప్రజలు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొ న్నారు.

## పోడు భూముల పట్టా పంపిణీ

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పిప్పల్‌దారి, నక్కలవాడ గ్రామాలకు చెందిన గిరిజన ఆదివాసులకు శుక్రవారం పోడు భూముల హక్కు పత్రాలను ఎంపీపీ తుల శ్రీనివాస్, బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్‌లు అందజేశారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో పిప్పల్‌ధరి సెక్రటరీ, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతిలో భాగంగా హోం సీడ్ మొక్కల పంపిణీ

కడెం, ప్రభాతవార్త :

కడెం మండలం మాసాయిపేట్ గ్రామంలో పల్లె ప్రగతిలో భాగంగా సర్పంచ్ రాముగౌడ్ ఆధ్వర్యంలో హోంసీడ్ మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాముగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజన్న, ఉత్కం వెంకటేష్ గౌడ్, రత్నాల భూమేష్, బుర్ర నరేష్ గౌడ్, పంజల నర్సయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

హాజీపూర్, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా హాజీపూర్ రాపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో శుక్రవారం సమగ్ర శిక్షణ నిధులు నుంచి 41 లక్షల రూపాయలతో మండల విద్య వనరుల కేంద్రానికి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు స్వర్ణలత శ్రీనివాస్‌తో కలిసి భూమి పూజ చేసి శిలాఫలాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వారి వారి సమస్యలను తెలిపెందుకు వీలుగా విద్య వనరుల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో అన్ని పాఠశాలలో విడతల వారీగా అన్ని హంగులతో పాటు మౌలిక వసతులు, ఆహ్లాదకరంగా ప్రభుత్వం తీర్చిదిద్దినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు అనే మల్లేష్, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి-రవి, మండల విద్య అధికారి పోచయ్య, డిఈ శ్రీనివాస్, ఏఈ రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మధవరపు జీవన్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు అన్నం మధు సుధన్ రెడ్డి, మంచాల శ్రీనివాస్, నాయకులు రావుల వెంకటేష్, సామల బుచ్చయ్య, కోట చిన్న సత్యగౌడ్, గడ్డం తిరుపతి, అలిశెట్టి కోరి, తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

**-మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ అన్నారు. శుక్రవారం నస్పూర్ పట్టణంలో 41 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మండల విద్యా వనరుల కేంద్రానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించి మాట్లాడుతూ మన ఊరు మన బడితో ప్రభుత్వ పాఠశాలల రూపరేఖలు మారిపోయాయని అన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మాధ్యమం ప్రారంభించండతో విద్యార్థుల సంఖ్య క్రమేపి పెరుగుతుందన్నారు. ఎమ్మార్సీ భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారును ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, ఎంఈవో పోచయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, అధికారులు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ కేజీబీవిలో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

నస్పూర్, ప్రభాతవార్త

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కస్తూరిభా గాంధీ బాలికల స్కూల్‌లో ఇంటర్ అడ్మిషన్లు జరుగుతూన్నయని ఎస్ఓ మౌనిక ఒక ప్రకటనలో తెలిపారు. బైపిసి 40, ఎంపిసి 40 సీట్లకు బాలికలు అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. ఎటువంటి డబ్బులు లేకుండా హస్టల్ వసతితో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబర్ 6301547545లో సంప్రదించాలన్నారు.

## నష్టపోయిన రైతులకు రూ.304కోట్లు విడుదల

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని, వారి కోసం తాజాగా 304 కోట్ల రూపాయలను విడుదల చేసిందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి మాట్లాడారు. గత మార్చి, ఏప్రిల్ మాసాల్లో కురిసిన అకాల వర్షాలతో రైతులు నష్టపోయారని, వారి కోసం మార్చి లోనే 151 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు. తాజాగా 304 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ జిల్లా అధ్యక్షులు రోకండ్ల రమేశ్, ఎంపీపీ గంగ్రత్ రమేశ్; పరమేశ్వర్, నాయకులు రాజు, జగదీష్ పాల్గొన్నారు.

## పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ఉట్నూర్, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అబుజర్ యాపై ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మృధుస్వభావి ఎల్లప్పుడు చిరునవ్వులతో అందరిని అప్యాయంగా పలకరించే వ్యక్తిత్వం, ఆపదంలో సుఖ దు:ఖల్లో కష్టాల్లో ఆదుకునే మంచి మనసున్న మా అన్నయ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాతో సాఫిగాసాగాలని అల్లాహ్‌తో కోరుకుంటున్నానన్నారు.